ప్రజాశక్తి
బుధవారం 22 నవంబర్ 2023
5
పార్వతీపురం మన్యం

24న జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - సాలూరు

మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం మండలంలో శుక్రవారంనిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం మార్పు చేస్తూ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల వంటా వార్పు

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మున్సిపల్ కార్మికులు మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన అనంతరం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలు అమలు కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై పోరాటాలకు మున్సిపల్ కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. అధికారం కోసం మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేస్తామని చెప్పి, నేడు ఆ హామీకి దూరంగా ఉన్నారని విమర్శించారు. క్లాప్ ఆటో డ్రైవర్లను, ఇంజనీరింగ్ వర్కర్లను వైసిపి ప్రభుత్వం మోసగించిందని, అతి తక్కువ వేతనాలిచ్చి వెట్టిచాకిరీ చేయించుకుంటుందని విమర్శించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు, ప్రభుత్వానికి అండగా ఉన్న మున్సిపల్ కార్మికులను, ఈ ప్రభుత్వం మోసగించిందన్నారు. జిల్లాలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నేటికీ ఉద్యోగాలు ఇవ్వడం లేదని, విమర్శించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు మాట్లాడుతూ పట్టణాల్లో జనాభా పెరుగుతున్నా కార్మికుల సంఖ్యను పెంచడం లేదని, చనిపోతున్న కార్మికుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో బెనిఫిట్స్ ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పురపాలక సంఘాలకు కలెక్టర్ నిధులు కేటాయించి, కార్మికులకు సబ్బులు, నూనెలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఎఒకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.రమణారావు, కోశాధికారి వెంకటరమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా కార్యదర్శి టి.ఇందూ, జిల్లా నాయకులు నాయకులు సింహాచలం, మల్లేష్, వేణు, భాస్కరరావు, సంజీవి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద వంటావార్పు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

పంట రుణాలు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

పంట రుణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ) సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ముఖ్యమైందని ఈనెలాకరుకు కనీసం 80 శాతం రుణాలు ఇవ్వాలన్నారు. బ్యాంకు బిజినెస్ కరెస్పాండెంట్లను పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. జగనన్న తోడు కార్యక్రమంలో బ్యాంకులు బాగా చేశారని ఆయన ప్రశంసించారు. పిఎం స్వనిధి సంబంధిత దరఖాస్తులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆయన సూచించారు. పిఎంఇజిపి పథకం కింద తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించిన కారణాలు సమర్పించాలని ఆదేశించారు. జాయింట్ లయబిలిటీ గ్రూపులకు ప్రాధాన్యతా క్రమంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 600 కొత్త గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ రైతులతో జాయింట్ లయబిలిటీ గ్రూపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ ఫలసాయాలు, ఇతర పంటల దిగుబడి సమయంలో దళారులు ప్రవేశించి గిరిజన రైతులను మోసగించే అవకాశాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. ఎటువంటి చర్యలకు అవకాశం లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ రైతులకు రుణాలు మంజూరు చేయాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలియజేశామని అన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

బ్యాంకు గ్యారంటీ విడుదల చేయాలి

జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఇందుకు బ్యాంకులు రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలు తక్షణం ఇవ్వాలని ఆదేశించారు. రిజర్వ్ బ్యాంకు అధికారి పిఎం పూర్ణిమ మాట్లాడుతూ అన్ని బ్యాంకుల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రాధాన్యతా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ టి.నాగార్జున మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో జాయింట్ లయబిలిటీ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లాలో జరుగుతోందని, అందులో అర్హులందరికీ బ్యాంకు సేవలు అందించాలని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, బిస, సాంఘ్షేమశాఖ ఇడిలు ఎస్.కృష్ణ, ఎం.డి.గయాజుద్దీన్, డిఎస్ఒ ఆర్.శివప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, టిపిఎంయు ఎపిడి వై.సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పికి స్వాగతం పలుకుతున్న సిఐ, ఎస్ఐ

పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి - గరుగుబిల్లి

స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి విక్రాంత్ పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించే భాగంలో పోలీసులు ప్రముఖ పాత్ర పోషించాలని, విధి నిర్వహణలో ఎలాంటి ఒడిదుడుకులకులోను కాకుండా సమస్యలను చాకచక్యంగా ఎదుర్కోవాలని అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం పనికిరాదని, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రతి ఉద్యోగి తనదైన ముద్ర వేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రాపర్టీ కి సంబంధించిన కేసుల విషయంలో జాగ్రత్త వహించి నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చినమేరంగి సిఐ ప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక ఎస్సై ఎం.రాజేష్ ఆధ్వర్యంలో ఎస్‌పికి గౌరవ స్వాగతం పలికారు.

పంచారామాలకు బస్సు సర్వీస్

ప్రజాశక్తి - పాలకొండ

కార్తీక మాసంలో ప్రతివారం పంచారామ శైవ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ పి. వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతి శనివారం మధ్యాహ్నం 3గంటలకు బస్సు బయలుదేరి ఆదివారం అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షరామం, సామర్లకోట పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లుందన్నారు. ఆసక్తికలవారు డిపో, కాంప్లెక్స్‌లో సంప్రదించాలన్నారు.

కార్మిక, రైతు మహాధర్నాకు తరలిరండి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఈనెల 27, 28 తేదీల్లో తలపెట్టిన కార్మిక, రైతు మహా ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక, రైతు సమన్వయ జిల్లా కమిటీలు పిలుపునిచ్చింది. ఈ మేరకు స్థానిక సుందరయ్య భవనంలో మహాధర్నా పుస్తకాన్ని సమన్వయ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కార్మిక, రైతు సమన్వయ కమిటీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారామమ్మ, కార్మిక, రైతు సమన్వయ కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు విజయవాడలో ఈనెల 27,28 తేదీల్లో జింఖాన్ మైదానంలో జరిగే కార్మిక రైతు మహా ధర్నాకు వందలాదిమంది కదిలి రావాలని అన్నారు. కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తుందని, ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపడమే మార్గమని అన్నారు. కొత్తగా కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలని, ఈ దిశలో విజయవాడ మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ధరలను నియంత్రించాలని, ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్‌టి రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌పై ఎక్సైజ్ పన్నులు తగ్గించాలని, రైల్వే రాయితీలు, పాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ పథకాన్ని విస్తృతం చేసి ఆహార భద్రత కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రతి ఏటా భారత కార్మిక మహాసభ నిర్వహించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేసి లీజు విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను ఆపాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, ప్రాథమిక హక్కుగా పని ప్రభుత్వ కాలనీ భర్తీ చేసిన ఉపాధి కల్పించాలని, ఉపాధి హామీ పనులను రోజుకు రూ.600 వేతనంతో 200 రోజులకు పెంచాలని, పట్టణాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు, ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం పెన్షన్ గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని రెగ్యులర్ చేయాలని, భవన నిర్మాణం, హామాలి ఆటో రవాణా రంగం తదితర అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు ఐక్యపోరాటాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక, రైతు సమన్వయ కమిటీల నాయకులు శ్రీను నాయుడు, గరుగుబిల్లి సూరయ్య, కొల్లి గంగునాయుడు, దావాల రమణారావు, రెడ్డి లక్ష్మునాయుడు, బంటు దాసు, తోట జీవ, పి.సంగం, ఎన్.రాజు, బాష, సుబ్బారావు, ప్రసాదు, యమ్మల మన్మధరావు, రెడ్డి ఈశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

కార్మిక, రైతు సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

మత్స్యకార సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాలో ప్రపంచ మత్సకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన మత్సకార దినోత్సవ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర స్టాల్‌ను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ సందర్శించి లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లబ్దిదారులకు పథకాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి, వారి ఆర్థికోన్నతికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, సబ్సిడీ ధరలపై వాహనాలు పంపిణీ చేస్తుందని, యువతను ప్రోత్సహించేలా ఫిష్‌హబ్‌ల నిర్మాణానికి ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండలం ఎల్విన్‌పేటకు చెందిన గంగందొర ప్రవీణ్ అచ్యుత్‌కు రూ.14.25 లక్షలు విలువైన లైవ్‌ఫిష్ రవాణా వాహనం, ఒక్కొక్కటి రూ.75 వేల విలువైన ఐస్ బాక్స్‌తో కూడిన ద్విచక్ర వాహనాలు తొమ్మిది యూనిట్లు లబ్దిదారులకు జిల్లా కలెక్టరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా మత్స్య సహకార సంఘ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మణరావు, ఆప్కాబ్ డైరెక్టరు మురళి, మత్స్య అభివృద్ధి అధికార్లు డి.గోపీకృష్ణ, శ్రీదేవి, లబ్దిదారులు హాజరైనారు.

ఎంపిడిఒగా రమేష్ బాబు

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక మండలపరిషత్ అధికారిగా జి.రమేష్‌బాబుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జెడ్‌పి సిఇఒ కె.రాజ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పనిచేసిన వివి శివరామప్ప ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఖాళీగా ఉన్న ఈ పోస్టును ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబుకు ఎంపిడిఒగా అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించి అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ మండలంలో గల అధికారులను, ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

కానరాని ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - వీరఘట్టం

ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంతో విద్యార్థులు అత్యధిక మార్కులతో పాటు శతశాతం ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లాలోని 15 మండలాల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మండలంలోని పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు కూడా ప్రత్యేక అధికారులను కలెక్టర్ నియమించారు. అయితే పదిరోజులు కావస్తున్నా అధికారుల జాడ కానరాలేదు. ఇప్పటికీ ఒక్క అధికారి కూడా తమ కేటాయించిన పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉంది. పదో తరగతి విద్యార్థులు ఏవిధంగా చదువుతున్నారన్న విషయం తెలుసుకున్న పాపన లేదు. ఉన్నతాధికారుల ఆదేశాలనే బేఖాతరు చేస్తున్న కిందస్థాయి అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి

ప్రత్యేక అధికారులు వీరే

మండలంలోని పది జిల్లా పరిషత్ పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించారు. వారిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలకు తహాశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, బాలికల ఉన్నత పాఠశాలకు పాలకొండ సిడిపిఒ బి.సిమ్మాలమ్మ, కంబరవలసకు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు పాలకొండ డిఎల్‌డిఒ వి.గోపాలకష్ణ, నర్సిపురంకు పాలకొండ సబ్ డిఫ్ఒ తవిటి నాయుడు, వండవకు స్థానిక ఎంపిడిఒ వై.వెంకటరమణ, కెజిబివికి సీతంపేట సిడిపిఒ,

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

కత్తులకవిటికి సీతంపేట డిఎంఒ పార్వతి, గంగంపేట గిరిజన ఆశ్రమ పాఠశాలకు ట్రైబుల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.సింహాచలం, బిటివాడకు సీతంపేట పిసరేస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తెట్టంగికి సీతంపేట వెలుగు ఎపిడి, తలవరం, వీరఘట్టంకు ఎంఇఒ-1 జి.గౌరు నాయుడు, నీలానగరానికి, వీరఘట్టం ఎంఇఒ-2కు ఆనందరావును నియమించారు. ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు కేటాయించి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయి? వారి స్థితిగతులు ఏమిటి? అని తెలుసుకొని వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి, పర్యవేక్షించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందజేయాల్సి ఉంది.

పర్యవేక్షించని అధికారులు వీరే

వీరఘట్టం జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారి, నర్సిపురం ప్రత్యేక అధికారి, కేజీబీవీ ప్రత్యేక అధికారి, కత్తుల కవిటి ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులు నియమించి దాదాపుగా పదిరోజులు కావస్తున్నప్పటికీ పాఠశాలను ఇప్పటికీ ప్రత్యేక అధికారులు సందర్శించకపోవడంతో ఆదేశాలు బేకాతరు చేసినట్లేనని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయమే ఎంఇఒ-2 ఆనందరావు వద్ద ప్రస్తావించగా, అధికారులకు సమాచారం ఇచ్చి పాఠశాల రప్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు

నెరవేరిన ప్రజల కల

ప్రజాశక్తి - పాలకొండ

జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ద్వారా తాగునీరందించి ప్రజల కల నెరవేర్చనుందని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గరుగుబిల్లి మండలం దత్తివలస, వీరఘట్టం మండలం విక్రాంపురం, నడుకూరు, టికె పురం, పాలకొండ మండలం తుమరాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి జలజీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు లక్ష్యం మేరకు ఏర్పాటు చేసిన మంచినీటి కొళాయిలు, పూర్తికావాల్సిన పనుల వివరాలను ఆర్డబ్ల్యూస్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ట్యాంక్ నింపే నీటి సౌలభ్యం, సంపు నుండి పైప్‌లైన్ల ద్వారా నీటి సరఫరా పరిశీలించారు. మంచినీటి కుళాయిలకు ఏర్పాటు చేసిన ట్యాప్‌ల నాణ్యతను తనిఖీ చేశారు. నడుకూరు కాలనీలోని శివారు ప్రాంతం వరకు ఇంటింటికీ వెళ్లి కుళాయిలు నుంచి సరఫరా అవుతున్న మంచినీటి ప్రవాహం, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇంటింటికీ మంచినీటి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా ఎలా ఉందని, ఇబ్బందులు ఏమైనా ఉన్నయా అని మహిళలకు కలెక్టర్ ప్రశ్నించగా తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయడం వల్ల ఆ సమస్యలు తీరాయని, అవసరాల మేరకు తాగునీరు అందుతుందని బదులివ్వడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. టి కె రాజపురంలో నిర్మాణంలో ఉన్న 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను పరిశీలించి డిసెంబర్ లోగా పనులను పూర్తి చేసి గుత్తేదారు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతాపరంగా లోపం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విక్రంపురంలోని హెచ్‌డిపిఇ పైప్ లైన్ పనులను పరిశీలించి వారం రోజుల్లోగా పైప్ లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయి కనెక్షన్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క మంచినీటి కొళాయి పెండింగ్ ఉండకుండా పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రణాళికా బద్ధంగా పనిచేసి ఇంటింటికి కుళాయిలను అమర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి ఒ.ప్రభాకరరావు, డిఇ పి.ఢిల్లేశ్వరరావు, పాలకొండ, వీర ఘట్టం ఎఇలు కెవిఎన్‌సి ప్రవల్లిక, పవన్ కుమార్, ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : తుండరాడలో ఇంటింటి కుళాయిలను పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యార్థుల ప్రత్యేక బస్సు పునరుద్ధరణ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -భామిని

విద్యార్థులకు ప్రత్యేక బస్సును ఆర్‌టిసి అధికారులు మంగళవారం పునరుద్ధరించారు. సోమవారం ఆదర్శ పాఠశాల విద్యార్థిని బస్సు ఎక్కుతుండగా జారిపడి పోయి గాయాలు పాలైంది. ఈ నేపథ్యంలో భామినిలో ప్రతీ రోజు విద్యార్థినిలు బస్సు కోసం పడే పాట్లు, స్టూడెంట్ స్పెషల్ బస్సు సర్వీసు నిలిపి వేసిన అంశంపై ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు ఆర్‌టిసి అధికారులు స్పందించారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు మంగళవారం విద్యార్థినిలకు స్టూడెంట్ స్పెషల్ బస్సును ఏర్పాటు చేశారు. మంగళవారం స్పెషల్ బస్సుతో వచ్చిన పాలకొండ ఆర్‌టిసి డిఎం పట్నాల వెంకటేష్ భామిని ఆదర్శ పాఠశాలను పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు కొత్తూరులో స్టూడెంట్ స్పెషల్ బస్సు బయలుదేరి భామిని 7.30కు చేరుకుంటుందని, భామిని నుండి బత్తిలి 8 గంటలకు చేరుకుని తిరిగి భామిని 8.30గంటకు చేరి కొత్తూరు 9గంటకు చేరుతుందని, అలాగే కొత్తూరు నుంచి సాయంత్రం 3గంటలకు బయలుదేరి భామిని 4గంటకు చేరుకుని విద్యార్థులను ఎక్కించి బత్తిలి వైపు విద్యార్థులు తీసుకువెళ్తుందని తెలిపారు. బత్తిలి నుండి భామిని చేరుకుని కొత్తూరు వైపు విద్యార్థులను ప్రతి రోజు తీసుకువెళ్తుందని డిఎం తెలిపారు. స్టూడెంట్ స్పెషల్ బస్సు ఏర్పాటు పట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రఘుపాత్రుని శివకుమార్, విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్‌టిసి డిఎం ధన్యవాదములు తెలిపారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారుచేయాలి

ప్రజాశక్తి - బలిజిపేట

శుద్ధమైన ఓటర్ జాబితా తయారు చేయాలని, యువతను ఓటరుగా నమోదు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, ఓటరు నమోదు అధికారి కె.హేమలత తెలిపారు. నియోజకవర్గంలో మరణాలు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. మండలంలోని పణుకువలస పిఎస్ నెంబర్ 167, సుభద్ర 169,170 పోలింగ్ కేంద్రాలు, బలిజిపేట మండలం బడేవలస గ్రామాల్లోని పిఎస్ నెంబర్ 171 కేంద్రంలో మరణాలు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను తనిఖీ చేశారు. బూత్ స్థాయి అధికారులు తమ వద్ద ఫారం - 6, 7, 8 అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి అందజేయాలని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, పెళ్లయి వేరొక ఊరు వెళ్ళిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. 18 ఏళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకు అర్హులని, 2024 జనవరి 1 నాటికి 18ఏళ్లు పూర్తి అయిన ప్రతి యువత ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుభద్రలో బిఎల్ఒలకు, సచివాలయ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్‌డిఒ హేమలత

మాతృ మరణాల నివారణే ధ్యేయం

ప్రజాశక్తి - పార్వతీపురం

మాతృ మరణాల నివారణే ధ్యేయంగా సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో మాతృ మరణాలపై ఉప జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ మేరకు సాలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణంపై విశ్లేషించారు. మృతి చెందిన వ్యక్తికి సాలూరు ప్రభుత్వాసుపత్రిలో అందించిన వైద్య సేవలను, వైద్యాధికారి, ఎఎన్ఎం, ఆశా అందించే సేవలపై ఆరా తీశారు. గర్భధారణ కాలంలో, ప్రసవానంతర సమయంలో నిర్వహించే ఆరోగ్య తనిఖీలు, పరీక్షలను రికార్డుల్లో, ఎంసిపి కార్డులో పరిశీలించారు. తదుపరి గర్భిణీకు ఎక్కడెక్కడకు రిఫర్ చేసినదీ, అక్కడ ఆసుపత్రిలో పొందే సేవలను పరిశీలించి మరణ కారణాలను సమావేశంలోని గైనకాలజిస్ట్‌లతో సమీక్షించారు. ఇకపై పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యవేక్షణ వివరించి, భవిష్యత్తులో తీసుకోబోయే కార్యచరణ పై చర్చించారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్.వినోద్, డిప్యూటీ డిఎమ్ హెచ్ఒ డాక్టర్ శివకుమార్, కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్‌లు డాక్టర్ కమలకుమారి, డాక్టర్ రోజాకుమారి, డాక్టర్ ద్రాక్షాయని, డిపిహెచ్ఎన్ఒ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పఠనానైపుణ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

డివిఎం పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

9, 10 తరగతుల విద్యార్థుల స్థాయిలను పర్యవేక్షించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలకు ప్రత్యేక అధికారులు/దత్తత అధికారులను నియమించినట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పార్వతీపురంలోని డివిఎం మున్సిపల్ హైస్కూల్ని ఆయన దత్తత తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఉపాధ్యాయుడిగా మారి గణితాన్ని బోధించారు. విద్యార్థులు పఠనా నైపుణ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా చక్కగా బోధించాలని సూచించారు. పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని, జ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. గతేడాది మాదిరిగానే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, అందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ప్రత్యేక బాధ్యత వహించాలని విజ్ఞప్తి చేశారు. దత్తత తీసుకున్న అధికారులు తమ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు, మంచి ఫలితాలు సాధించుటకు శ్రద్ధ వహించాలని తెలిపారు. డిఇఒ ఎన్.ప్రేమకుమార్, హెచ్ఎం బి.గోవిందరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఏరియా ఆస్పత్రిని సందర్శించిన పిఒ

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఏరియా ఆసుపత్రిని ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు. ప్రతిరోజు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి పొలాలు పరిశీలన

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన స్థానాన్ని మంగళవారం పాలకమండలి సభ్యులు డి.సాయిలక్ష్మి, పి.గురుమూర్తి సందర్శించారు. విత్తన ఉత్పత్తి పొలాలను పరిశీలించారు. రైతులకు ఉపయోగపడే విత్తనాలు తయారు చేయాలన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం పరిస్థితులు గురించి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరాలు, సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త పి సీతారాం శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సమాజ్ పరివర్తన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోషల్ స్టడీస్ మెటీరియల్ పంపిణీ చేశారు. అలాగే ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ముగ్గురు విద్యార్థినులకు యూత్ ఫర్ సేవా సంస్థ సహకారంతో బ్యాగులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.హేమసుందర్, సమాజ పరివర్తన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, జమ్మిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏనుగుల గుంపును తరలించాలి

ప్రజాశక్తి -కొమరాడ

మండలంలో తిష్ట వేసిన ఏనుగుల గుంపును శాశ్వతంగా అటవీ ప్రాంతానికి తరలించాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. మండల సమస్యపై మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఏనుగుల భయంతో రైతులు సకాలంలో పంటల పండించుకోలేక పొలాలకు వెళ్లలేక భయాందోళనతో ఉంటున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో అటవీశాఖ అధికారులు ఏనుగులు వెనకాల తిరగడమే తప్ప తరలించే పరిస్థితులేవన్నారు. ఇటు అటవీశాఖ అధికారులు కానీ, ఇటు పాలకులు గానీ ఏనుగులను తరలించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శించారు. అలాగే నేటికి 15 రోజులైనా ఒంటరిగా ఏనుగు కనిపించకపోవడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పొలాలకు వెళ్లడానికి భయపడే పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే ఒంటరి ఏనుగు స్థితిగతులు తెలియజేసి ఏనుగులను అడవికి లేదా జూకు తరలించి ప్రజల ప్రాణాలను, రైతుల పంటలను కాపాడాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు ఉపేంద్ర పాల్గొన్నారు.

చదవడంపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

విద్యార్థులు పుస్తకాలు చదవడంపై ఆసక్తిని పెంచుకొని విజ్ఞానవంతులు కావాలని గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు టి.శివకేశవరావు అన్నారు. మండలంలోని అడ్డాపుశీల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టేకు వెంకటరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారోత్సవాల సందర్భంగా 6,7,8 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన పద్య పఠన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములమ్మ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జిపిఎస్ ట్రాకింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని రైతు భరోసా కేంద్రాలు, పొలాల నుంచి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు జిపిఎస్ ట్రాకింగ్ వాహనాలకు తప్పనిసరిగా ఉండాలని పాలకొండ ఆర్‌డిఒ ఎం.లావణ్య అన్నారు. మంగళవారం జిపిఎస్ ట్రాకింగ్ మిషన్ తనికీ చేపట్టారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఎన్నెన్ని వాహనాలు ఉన్నాయి, రిజిస్ట్రేషన్ చేసి జిపిఎస్ ట్రాకింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట తహశీల్దార్ నరసింహమూర్తి, జీసస్ మేనేజర్ దాసరి కృష్ణ, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

పలుచోట్ల నైట్ బ్లడ్ సర్వే

ప్రజాశక్తి - కురుపాం

బోదకాలు వ్యాధిని గుర్తించేందుకు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కురుపాం సచివాలయం పరిధిలో గల దాసరి వీధి, మేదరి వీధి, తెలగ వీధి, మంతిని వీధి, కిమిడి వీధి ల్లో రావాడ రామభద్రపురం పిహెచ్ సి వైద్య సిబ్బంది నైట్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏళ్లు దాటిన ప్రతి వ్యక్తికి రక్తపూతల తీయడం జరిగిందన్నారు. ఈ రక్త పూతలు జిల్లా ఫైలేరియా కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తారని, ఎవరికైనా బోదకాలు వ్యాధి ఉన్నట్టు నిర్ధారణ అయితే వారికి మందులు సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారి చీకటి శంకరరావు, ఎం పి హెచ్ ఈ ఓ సూర్యనారాయణ, జిల్లా ఫైలేరియా యూనిట్ సూపర్వైజర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి - సాలూరు

పట్టణం లోని ప్రేమ ఆసుపత్రి లో మంగళవారం నిర్వహిం చిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆసు పత్రి నిర్వాహకులు డాక్టర్ శామ్యూల్ రాజు పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో 390మంది పేదరోగులు ఉచిత వైద్య సేవలు పొందారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ నంబూరు తిరుమలాదేవి, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ బంకురు భరత్ కుమార్, రక్త క్యాన్సర్ నిపుణులు డాక్టర్ దూసి విద్యాసాగర్ సేవలందించారు. శిబిరానికి హాజరైన వారికి రూ.2.5లక్షలు విలువ చేసే లేబ్ టెస్టులు, బిఎండి టెస్టులు, ఎక్స్‌రే టెస్టులు, ఉచితంగా చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పల నాయుడు, వైసిపి నాయకులు బవిరెడ్డి శివప్రసాద్, పి.అప్పలస్వామి, బాలకష్ణ సందర్శించారు. ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా మందులు, పరీక్షలు ఉచితం చేయడం పై వారు డాక్టర్ శామ్యూల్ రాజును

వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆదర్శంగా 'జీవ' రైతుల పంటల సాగు

నాబార్డ్ కన్సల్టెంట్ సతీష్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని రాయగడ జమ్ము పంచాయితీలోని రాయగడ జమ్ము, గొరడ, పెంగవ, వల్లాడ గ్రామాల్లో జట్టు ట్రస్ట్ నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్న జీవ కార్యక్రమాన్ని నాబార్డు సలహాదారు సతీష్, డాక్యుమెంటర్ హర్ష్ కమాత్ (గోవా) రెండు రోజుల పాటు సందర్శించి విజయగాధలు సేకరించారు. పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఈ నాలుగు గ్రామాల్లోని రైతుల క్షేత్రాలు సందర్శించి వారి అనుభవాలు, పంటల విధానాలు సేకరించేందుకు వచ్చామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ముందుగా రాయగడ జమ్ము గ్రామానికి చెందిన పువ్వుల అనసూయ మాతోట క్షేత్రంలో పంటలను పరిశీలించి వారి విజయగాధను సేకరించారు. మామిడి మొక్కల్లో అంతర పంటలుగా వేసుకున్న వంగ, టమోటా, మిరప, బెండ, చిక్కుడు, కంది, పసుపు, అల్లం, జొన్న, సీమ పెండలం, కర్ర పెండలం, బహువార్షిక మిరప, బంతి, అరటి, బీర, దొండ, చిక్కుడు, అనాస పనస, బత్తాయి, బొప్పాయి, కరివేప, సామలు, కొర్రలు, చోడి, పశుగ్రాసం గడ్డి సాగుతో పాటు నాటు కోళ్ల బ్రీడ్ యూనిట్ ద్వారా కోడి పిల్లల పెంపకాన్ని సందర్శించి వారి ఆదాయ వ్యయాలను డాక్యుమెంట్ చేశారు. అనంతరం జీవా కార్యక్రమంలో భాగంగా పెంగవకు చెందిన పువ్వుల దివాకర్ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలు సేకరించారు. ఇందులో చిరు ధాన్యాలతో మిశ్రమ పంటలు, మామిడి తోటల్లో నువ్వులు, ఉలవలు, కంది, పైనాఫిల్, పసుపు, అల్లం, బహువార్షిక మిరప, నాటు కోళ్ల పెంపకం, అజోల్లా పెంపకం మొదలైన పంటల సాగును వాటి ఆదాయాల వివరాలను తెలుసుకుని సంతప్తిని వ్యక్తం చేశారు. జీడి తోటలో అంతర్ పంటలు సాగు చేస్తున్న రాయగడ జమ్ముకు చెందిన సుందరమ్మను కలిసి జీడిలో అంతర్ పంటల సుసాధ్యాన్ని తెలుసుకున్నారు. సుందరమ్మ ఒంటరి మహిళ అయినప్పటికీ తన భూమి కొరకు అవసరమైన ఘన, ద్రవ జీవామృతాల తయారీని సందర్శించి అభినందించారు. గొరడకు చెందిన తాడంగి బంగార్రాజు మామిడి తోటల్లో సాగు చేస్తున్న శ్రీరాగి, పసుపు, అల్లం, కొండచీపుర్లు, కూరగాయలు,

ప్రకృతి విధానంలో సాగుచేస్తున్న పంటలను పరిశీలిస్తున్న నాబార్డు సలహాదారు సతీష్

పైనాపిల్‌తో పాటు సుమారు 52 రకాల పంటల సాగు, నాటు కోళ్ల పెంపక కేంద్రాన్ని సందర్శించారు. ఇదే గ్రామానికి చెందిన అమరావతి సాగు చేస్తున్న దేశీయ వరిశ్రీ సాగు విధానాన్ని అందులో గల లాభాలు, వరి చేను గట్లపై గల వివిధ పంటలను పరిశీలించి వివరాలు సేకరించారు. జీవా కమిటీ సభ్యుడైన కీలక చిరంజీవులు అన్నపూర్ణ పంటల నమూనాలో సాగు చేస్తున్న కూరగాయల సాగును మరియు ఆదాయ వ్యయాలను డాక్యుమెంట్ చేశారు. జీవా కార్యక్రమంలో భాగంగా జట్టు ట్రస్ట్ ఏర్పాటు చేసిన వనరుల కేంద్రాన్ని పరిశీలించి అవి రైతులకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనే విషయాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతోట జీవా కమిటీ అధ్యక్షులు తాడంగి జమ్మయ్య, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరోజ్ ప్రహారాజ్, జీవా కో ఆర్డినేటర్ ప్రభొదు, రిసోర్స్ పర్సన్ పేకాపు మురళి, ప్రకృతి వ్యవసాయం కార్యకర్తలు పువ్వుల రామారావు, జగదీష్, మన్మథ, సంతోషి, శ్రీహరి, పత్తిక రామారావు, సుబ్రహ్మణ్యం, లింగరాజు, రమేష్, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజల చెంతకు పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొమరాడ

వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి మరింత బలోపేతం చేసేలా చర్యలు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని విక్రమపురంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సర్పంచ్ కళింగ శైలజ ఆధ్వర్యంలో ఆమె ప్రారంభించారు. అనంతరం సచివాలయ భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం బయట ఉన్న ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ప్రభుత్వ ఇటీవల కాలంలో విడుదల చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సేవలు సక్రమంగా అందించడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలు వివిధ పనుల కోసం మండల కార్యాలయాల చుట్టూ ప్రదర్శనలు చేసినప్పటికీ పనులు జరగక అనేక ఇబ్బందులు పడే వారిని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని అన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి సచివాలయ వ్యవస్థతో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

అధ్యక్షులు పరీక్షిత్‌రాజ్, జెడ్‌పిటిసి సభ్యులు ద్వారపు రెడ్డి లక్ష్మి, ఎంపిపి శెట్టి శ్యామల, ఎంపిడిఒ ఎల్‌వి అప్పారావు, తహశీల్దార్ మల్లికార్జునరావు, డిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ కళింగ మల్లేశ్వరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి ఫణి, వైసీపీ నాయకులు జనార్ధన రావు మధుసూదన్ రావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.సూర్పనాయుడు, డి.శ్రీధర్, సానికొసిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనే మళ్లీ సిఎం కావాలి : శత్రుచర్ల

ప్రజాశక్తి - కొమరాడ

రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైసిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజ్, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని విక్రమపురంలో మళ్లీ జగన్ ఎందుకు రావాలి అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం వద్ద వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గల రామమందిరం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలించాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయి పథకాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన్, సీనియర్ నాయకులు మధుసూదనరావు, కలింగ మల్లేశ్వరరావు, ఎం.సూరపునాయుడు, దాసరి శ్రీధర్, జడ్పిటిసి లక్ష్మి, ఎంపిపి శ్యామల, సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ సిరిపురపు రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : మండలంలోని వెంకంపేట, పెదబొండపల్లి సచివాలయాల్లో జరిగిన జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎ.జోగారావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకంపేట సచివాలయం, ఆర్బీకేల నిర్మాణంచ ఇంటింటికీ తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పెదబొండపల్లిలో కూరగాయలు అమ్ముకునేందుకు ఆధునిక మార్కెట్ నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మి రమేష్, ఎంపిపి మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైస్ ఎంపిపి సిద్ధ జగన్నాథరావు, బి.రవికుమార్, ఎంపిడిఒ, స్థానిక సర్పంచ్ తీళ్ల కృష్ణారావు, సవరపు తౌడమ్మ, పిఎసిఎస్ చైర్మన్ తీళ్ల శివ నాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడిలోవ, బిల్లగుడ్డివలసలో...

మండలంలోని పిడిలోవ, బిల్లగుడ్డివలస తదితర గిరిజన గ్రామాల్లో ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. గిరిజనులకు పోడు భూములపై శాశ్వత భూ హక్కు కల్పించడం, గిరిజన అటవీ భూమి సాగు చేసే వారికి కూడా రైతు భరోసా, భూమి లేని గిరిజనులకు అటవీ భూములపై హక్కు, డి పట్టా భూములపై హక్కులు కల్పించడం వంటివి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గిరిజనులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలోని దబ్బగెడ్డలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి" కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసునాయుడు, వైసిపి నాయకులు మావుడి రంగునాయుడు ఆధ్వర్యాన నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగన్ ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలని, గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి మర్రి పారమ్మ, ఎంపిపి సీదారపు లక్ష్మి, వైసిపి నాయకులు రౌతు సాయి, కృష్ణ, పకీరు నాయుడు, నోడల్ అధికారి దేవకుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

భామిని : మండలంలోని నేరడిబిలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం వైసిపి మండల కన్వీనర్ తోట సింహాచలం ఆధ్వర్యా నిర్వహించారు. తొలుత వైసిపి జెండాను ఎగురవేసి, వై సి పి సంక్షేమ పథకాలు లబ్దిదారులతో కూడిన జాబితాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో నేరడి సర్పంచ్ సరిసభద్ర బాలయ్య, గురండి సర్పంచ్ జామి భైరగి, వైసి పి నాయకులు అర్లి రాజశేఖర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

గరుగుబిల్లి: మండలంలోని ఉల్లిభద్రలో ఎపికి జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉరిటి రామారావు, జెడ్పీ వైస్ చైర్మన్

పార్వతీపురం : పిడిలోవలో మాట్లాడుతున్న జమ్మాన ప్రసన్నకుమార్

మరిశర్ల బాపూజీ నాయుడులు సచివాలయాల పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరణతో పాటు జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ ఎఒ నాలి అర్జునరావు, ఇఒపిఆర్‌డి ఎల్.గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు, గ్రామ సచివాలయాల ఎంఎల్‌ఒ పెరుమాళ్ల వాసు ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం : మండలంలోని నడిమికెళ్లలో ఆంధ్రప్రదేశ్ కి జగనే సీఎం కావాలని కార్యక్రమం ఎంపిపి డి.వెంకటరమణ ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్సర్పంచ్ సుజాత- శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కేఎల్ ప్రసాద్, విక్రం పురం మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ సచివాలయ కార్యదర్శి ఎన్ కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీతంపేట : ఆడలిలో ప్రచారం చేస్తున్న పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయకృష్ణ

పెద్దగూడలో భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని మర్రిపాడు పంచాయతీ పెద్దగూడలో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పడాల భూదేవి ఆధ్వర్యాన నిర్వహించారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బిడ్డిక జయలక్ష్మి, ఎంపిటిసి ప్రతినిధి బిడ్డిక చిలకమ్మ, సవర శరత్, సీనియర్ నాయకులు సవర మంగయ్య, బిడ్డిక రామకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడలిలో...

మండలంలో ఆడలిలో పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ మండల టిడిపి అధ్యక్షులు సవర తోట మొఖలింగం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయకష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫేస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను వివరిస్తూ ఖచ్చితంగా చంద్రబాబునాయుడు మళ్లీ సిఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సీతంపేట బిసి సెల్ అధ్యక్షులు ఆర్.రంగనాథం, క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మక చంద్రశేఖర్, భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారకర్త తోయిక సంధ్యారాణి, నిమ్మక గాసయ్య, నిమ్మక కర్రయ్య, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరు: బాబు స్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ అన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం టిడిపి నాయకులు పట్టణంలోని 8వార్డు కొంకివీధిలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి సంధ్యారాణి ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి అధికారంలోకి వస్తే పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామో తెలియజేసే కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గుమ్మ లక్ష్మీపురం : ఏజెన్సీలో టిడిపికి అపూర్వ ఆదరణ వస్తుందని కురుపాం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నాయకులు కడ్రక కళావతి, జానకి, సొంటేనే రాజేష్, చిన్నారావు, అడ్డాకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలం

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని, మున్సిపల్ కార్యాలయంలో పలు విభాగాల్లో జరుగుతున్న లోపాలను సరిచేయాలని పట్టణ పౌరసంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు రీజినల్ డైరెక్టర్ నాగరాజుతో అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి పన్నుల వసూలు, రీ సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించేందుకు వచ్చిన రీజనల్ డైరెక్టర్‌ను పాకల సన్యాసిరావు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ ప్రజలు వివిధ రూపాల్లో చెల్లిస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. తాగునీరందించడం లేదని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చర్యల్లేవని, సెంటర్ లైటింగ్ నిర్వహణ అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులతో సొంత పనులు చేయించుకుంటున్నారని, నిబంధనలను పాటించడం లేదని, పై విషయాలపై దృష్టి సారించి పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

పేద కుటుంబానికి వితరణ

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని పెదపెంకికి చెందిన రాయి గణపతి అనే నిరుపేద కుటుంబానికి మామ యువత లీడర్ గుడివాడ హరినాథ్ మంగళవారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబంలో ఉన్న ఆరోగ్య ఆర్థిక సమస్యలను ఉద్దేశించి కుటుంబానికి ఆసరాగా ఆయన నిలిచారు. నిరుపేదలకు సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరిదేనిలో లేదని ఆయన కొనియాడారు. ఈ మొత్తాన్ని నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు సంజీవ నాయుడు సమక్షంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు చిన్నంనాయుడు, కిరణ్ పాల్గొన్నారు.

మాతుమూరులో పొలంబడి

ప్రజాశక్తి - పాచిపెంట

రైతులకు వివిధ పంటలపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసినదే డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమమని కావున రైతులంతా పాల్గొని రవి సీజన్లో మొక్కజొన్న పంటపై పొలంబడిని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని మాతమూరులో ఏర్పాటు చేసిన పొలంబడిలో మాట్లాడుతూ రైతులు అవలంబిస్తున్న పద్ధతులపై రైతులను ఎంపిక చేసి వారు పొలంబడిలో పాల్గొని, వ్యవసాయ పద్ధతులపై ప్రాథమిక సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు మంగళవారం తెలుగు ఎల్ఐపి లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ శిక్షణను డిప్యూటీ డిఇఒ ఎ.లిల్లీరాణి సందర్శించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలని అన్నారు.

ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ గోవిందరావు

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి : జెసి

ప్రజాశక్తి - పాచిపెంట

పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నతాధికారిగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఒక్కొక్క ఉపాధ్యాయులు 78 మంది టెన్త్ విద్యార్థులను దత్తత తీసుకొని సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఇంటి వద్ద ఉన్న సమయంలో చదువుతున్నారా లేదా అన్న విషయాన్ని తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. కొంతమంది విద్యార్థులు తరగతులకు గైర్హాజరవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. డిసెంబర్ 16న తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయాలని హెచ్ఎంను ఆదేశించారు. జెసి వెంట తహశీల్దార్ రాజశేఖర్, ఎంపిడిఒ పి.లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెడ్డీ గ్యాంగ్ పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి - పాలకొండ

చెడ్డీ గ్యాంగ్‌పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.శివ ప్రసాద్ సూచించారు. విలువైన ఆభరణాలు, నగదు బ్యాంక్ లాకర్‌లో భద్రపరుచుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి రకరకాల శబ్దాలతో తప్పు తోవా పట్టించి దోపిడీకి పాల్పడతారని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా అనుమానస్పద స్థితిలో తారాసపడితే వెంటనే డయల్ 100కి గానీ, తనకు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రం లోని ప్రయివేటు పాఠశాలల గుర్తింపు నకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె.సాయిశ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయివేటు పాఠశాలల రికగ్నిషన్‌ను మూడేళ్ల నుంచి ఎనిమిదేళ్లకు పెంచడం మంచి పరిణామమని చెప్పారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసి ఒప్పించడంలో కృషి చేసిన రాష్ట్ర సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎగువ తాడికొండలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రాఫా ఫౌండేషన్, మధుశ్రీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో మండలంలోని ఎగువ తాడికొండలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రవికుమార్ గిరిజనులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాఫా ఫౌండేషన్ డైరెక్టర్ ప్రవీణ్ కంటి మహంతి ఉన్నారు.

పాచిపెంట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - కురుపాం

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సరళకుమారి అన్నారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్‌కు డిసెంబర్ 8 నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే నిరవధిక సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె. సరోజ, యూనియన్ నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పాచిపెంట : స్థానికఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు టి.ప్రభావతి, ప్రాజెక్ట్ నాయకులు సుశీల సీతమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి గతంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వేతనం పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలని, యాప్‌ల భారం తగ్గించాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, పెద్దఎత్తున అంగన్‌వాడీ పాల్గొన్నారు.

మత్స్య కారుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పలు పథకాలు మంజూరు చేస్తున్నట్టు ఎంపిపి ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా హిక్కింవలసలోని జగన్నాథ పట్నాయకుని చెరువులో మంగళవారం చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేపల వేటను ప్రోత్సహిస్తూ, మంచి జీవనోపాధి కల్పించడానికి నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను వినియోగదారులకు అందించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖఅధికారి వేముల తిరుపతయ్య, స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పాలకొండ

పట్టణంలోని 17,19 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వి.కళావతి నిర్వహించారు. ఇంటి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకయ్యారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ యందవ రాధకుమారి, కమిషనర్ సర్వేశ్వరరావు, వైసిపి నాయకులు లిల్లీ పుష్పనాథం, కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు, పల్లా భాను, కొంచాడ అరుణ్ ఉన్నారు.